# టెర్రరిస్ట్

—కె.జె. నెహ్రూ



సికింద్రాబాద్ స్టేషన్ జనంతో క్రిక్కిరిసి వుంది. మీనార్ ఎక్స్‌ప్రెస్ రావడానికి యింకా అరగంట టైముంది. టాక్సీలోంచి రామారావు, జానకి హడావిడిగా దిగి లగేజితో ఎంక్వయిరీ కౌంటర్ దగ్గరకెళ్ళి తమ రిజర్వేషన్ కన్‌ఫర్మ్ చేసుకున్నారు.

అప్పుడు గమనించింది జానకి. తమకి సరిగ్గా అయిదు గజాల ఒక సర్దార్జీ ఫుల్ సూటులో దూరంలో నుంచుని జేబులో నుంచి ఒక తెల్లటి ఉండలాంటిది బయటకు తీసి జానకి తనవేపు చూస్తోందని గమనించి కంగారుగా ఆ వుండని తన జేబులోకి తోసేసుకున్నాడు. అది గమనించిన జానకికి ఏదో అనుమానం వచ్చినా మనకెందుకు అని వూరుకుంది.

ఇంతలో మీనార్ ఎక్స్‌ప్రెస్ ఒక గంట ఆలస్యంగా వస్తుందని ప్రకటన వినిపించింది. జానకి, రామారావు వెయిటింగు రూము వేపు నడిచి కుర్చీల్లో కూర్చున్నారు.

అప్పటికి వీళ్ళకి ఎదురుగా వున్న కుర్చీలో యిందాక చూసిన సర్దార్జీ కూర్చొని వుండటం జానకి గమనించింది. అతను కూడా పరీక్షగా జానకినే గమనిస్తుండటంతో జానకి తల తిప్పేసుకుంది. సర్దార్జీ ఎవరూ గమనించటం లేదని నిరారించుకుని జేబులోంచి తెల్లని వస్తువుని జాగ్రత్తగా బయటకు తీసాడు. అప్పుడే అటు తిరిగిన జానకిని గమనించి కంగారుగా ఆ వస్తువును జేబులో వేసుకున్నాడు. దీంతో జానకి అనుమానం బలపడింది. వెంటనే రామారావుతో.

"ఏమండీ యిందాకట్నుంచి చూస్తున్నాను ఆ సర్దార్జీ అస్తమానం జేబులోంచి ఏదో వస్తువును బయటకు తీసి నన్ను చూసి కంగారుగా మళ్ళీ జేబులో పెట్టుకుంటున్నాడు. వాడేదో టెర్రరిస్టని నాకు అనుమానం. ఆ జేబులో వుంది టైం బాంబై వుండొచ్చు" అంది.

"నీకు అన్నీ అనుమానాలే. మాట్లాడకుండా కూర్చో"

"మీనార్ ఎక్స్‌ప్రెస్ మరొక పది నిముషాలలో రెండవ నంబరు ప్లాట్‌ఫారమ్ మీదకు వచ్చును" అనే ప్రకటన వినపడింది.

రామారావు, జానకి ఓవర్ బ్రిడ్జిమీంచి ప్లాట్‌ఫారం మీదకు వెళ్ళిన ఐదు నిమిషాలకి మీనార్ వచ్చింది. ఫస్టు క్లాస్‌లో తమ కూపేలో సామాను పెట్టుకుని మేగజైన్సు కొనడానికి రామారావు క్రిందికి దిగాడు. కిటికీ దగ్గర సీట్లో కూర్చుని జానకి జనసందోహాన్ని చూస్తోంది. అప్పడే తన లగేజితో లోపలికి వచ్చి జానకి ఎదురుగా వున్న సీట్లో కూర్చుంటూ జానకిని చూసి పలకరింపుగా నవ్వాడు సర్దార్జీ.

అది గమనించగానే భయంతో బిగుసుకుపోయింది జానకి. వళ్ళంతా చెమటలు పట్టేసాయి. అయినా బింకంగా తల తిప్పకుని, ప్లాట్‌ఫారం వేపు భర్తకోసం చూస్తోంది.

తనను జానకి గమనించటం లేదని గ్రహించి సర్దార్జీ తాపీగా కోటు జేబులో వున్న వస్తువుని బయటకు తీయబోయాడు. హటాత్తుగా జానకి తనవేపు తిరగటంతో వెంటనే ఆ వస్తువును తిరిగి జేబులోకి తోసేసాడు. దీంతో జానకి అనుమానం ధృవపడింది. వెంటనే ట్రైను దిగి కంగారుగా భర్త కోసం చూసింది. ఇంతలో రామారావు వచ్చాడు. అతనితో తను చూసిందంతా చెప్పింది. రామారావుకి కూడా అనుమానం బలపడింది. జానకిని అక్కడే వుండమని చెప్పి రైల్వే పోలీసులకు తన అనుమానాన్ని వ్యక్తం చేశాడు.

సబ్ ఇన్‌స్పెక్టర్ ఇద్దరు కానిస్టేబుల్స్‌ని తీసుకుని రామారావుతో కంపార్ట్‌మెంటులోకి వెళ్ళి ఆ సర్దార్జీని పరిశీలనగా చూసి

"సర్! మాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం మిమ్మల్ని మీ సామాన్ని తనిఖీ చేయాలి"

"తనిఖీ చేయడమా? ఎందుకు?"

"మీ దగ్గర మారణాయుధం లాంటివి వుండొచ్చని సమాచారం అందింది"

"డామ్‌షిట్! నా దగ్గర అలాంటివేం లేవు. నేనెవరని మీ వుద్దేశం?"

"సారీ సార్ మా డ్యూటీ మేం



ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక 0-2-96

# జ్యోతిషం సమాధానాలు

శ్రీ నరసింహమూర్తిగారు పార్వతీపురం

జ: 1996 సంవత్సరం మీకు వ్యాపారరీత్యా బాగా వుండును. కర్కాటక రాశి, పునర్వసు 4 పాదం. మంచి కాలము.

శ్రీ ఆనంద, పాందువ్వ

మీ జాతక ప్రకారము ఈ సంవత్సరము 1996 ఇల్లు కట్టుకునే స్థితి వున్నది. శని ఉత్తరాభాద్రకు రావలెను. 1-5-96

మోహర ప్రసాద్, గూడూరు

రోహిణి నక్షత్రం. 15-5-96 మంచి మీ కుటుంబంతో కలసి వుందురు. మంచి కాలము.

శ్రీ గోపాలకృష్ణ, నాగార్జునసాగర్ డ్యాం

15-5-96 నుంచి ఉద్యోగము వచ్చును. చంద్ర మహర్దశ మంచిది.

శ్రీ రామశేషగిరిరావు, సికింద్రాబాద్

96 సంవత్సరము మీకు కొంత విశ్రాంతినిచ్చును. సింహరాశి మ[illegible] నక్షత్రం.

బి.శ్రీవాణి, విజయవాడ

మీకు 1997 మొదటి భాగములో వివాహము అగును. రోహిణి నక్షత్రము, వృషభ రాశి.

శ్రీ అద్దేపల్లి వెంకటసుబ్బారావు, సామర్ల కోట

మీన రాశి 15-5-96 నుంచి స్థిరత్వం పొందుట, ఉద్యోగము వచ్చుట జరుగును.

నరసింహమూర్తి, కందుకూరు

మీరు వున్న చోటులోనే వుండి వృద్ధి చెందెదరు. వృత్తిపరముగా 96 చాలా మంచిది.

గోగాడ వెంకటచలపతిరావు, రాజమండ్రి

ఉద్యోగం ఎప్పుడు వస్తుంది?

జ:- మీకు శుక్రమహర్దశలో చంద్రాంతరమున ఉద్యోగం లభిస్తుంది. షుమారుగా 15-4-96 తరువాత.

సీత, విజయవాడ

వివాహం ఎప్పుడు అవుతుంది?

జ:- 1996 జూన్ 15వ తేదీ తరువాత వివాహం అవడానికి గ్రహస్థితులు అనుకూలంగా వున్నాయి. శని ఉత్తరాభాద్ర నక్షత్రంకు రావాలి.

వేణుమాధవ్, సికిందరాబాద్

నా భవిష్యత్ ఎలా వుంటుంది?

జ:- 1996 మే ఒకటి నుండి మంచిరోజులు వస్తాయి.

ఎ.మురళి, విశాఖపట్నం

నా భవిష్యత్, ఉద్యోగం ఎలా వుంటాయి?

జ:- ఆర్థికగానూ, వృత్తిపరంగానూ వర్తమాన కాలం బాగానే వుంది. శని, గురు రాసుల సంచారం బాగుంది.

జి.కాశీవిశ్వనాథప్రభాకర్, విజయవాడ

భవిష్యత్‌లో నా ఉద్యోగం సాఫీగా వుంటుందా?

జ:- మీకు నీచ భంగరాజయోగం. ఆర్థికపరంగా, వృత్తిపరంగా విజయం పొందుతారు.

ఎం.వి.రామకృష్ణ, విజయనగరం

ప్రభుత్వ ఉద్యోగం వస్తుందా?

జ:- 1996 జూన్ తరువాత ఉద్యోగం లభిస్తుంది. జీవితం బాగానే వుంటుంది.

జ్యోతిషరత్న
పిండిప్రోలు సూర్యనారాయణమూర్తి
విజయవాడ-2

---

చేయాలి గదా! దయచేసి మీరు సహకరించాలి."

"ఆల్‌రైట్! మీ డ్యూటీకి అడ్డం రాను. సోదా చేసుకోండి"

జానకి రామారావు వాళ్ళనే గమనిస్తున్నారు.

పోలీసులు అతని సూటుకేసు, బాగ్ సోదా చేసి

"సారీ సార్. మిమ్మల్ని కూడా చెక్ చేయాలి" అంటూ అతని కోటు జేబులో చేయిపెట్టి టెన్నిస్ బాల్ సైజులో కాగితంలో చుట్టి వున్న వస్తువుని బయటకు తీసి అనుమానంతో "ఏమిటిది? టైం బాంబా లేక నాటుబాంబా?" తీవ్రంగా అడిగాడు.

"ప్లీజ్ కూల్‌డౌన్ ఇన్‌స్పెక్టర్. ఇందాకట్నించీ చూస్తున్నాను. మీ ధోరణి మీదేకాని నేను చెప్పడానికి అసలు అవకాశం ఇవ్వటంలేదు. ప్లీజ్ హియర్ ఎబవుట్ మీ".

"ఏమిటి మీరు చెప్పదలచుకుంది?"

"అయామ్ కుల్‌దీప్‌సింగ్. నేను బొంబాయిలో ఒక ప్రయివేట్ కంపెనీలో జనరల్ మేనేజర్ని. బిజినెస్ పనిమీద ఏడాదికో రెండేళ్ళకో ఒకసారి హైద్రాబాద్ వస్తూంటాము. వచ్చినపుడల్లా ఇక్కడ నాకిష్టమయింది కొనుక్కోవడం అలవాటు. ఎవరయినా చూస్తారని ఇంతవరకూ దానిని తీయలేదు. అంతే! యూ ఆర్ మిస్టేకన్ మీ"

"మీరు ఇక్కడికి వచ్చినప్పుడల్లా బాంబుల్లాంటివి కొనుక్కుంటూ వుంటారా?" పరిహాసంగా అన్నాడు ఎస్సై.

గ్లామర్ క్వీన్ శ్రీదేవి నటిస్తున్న మలయాళ చిత్రం 'దేవరాగం'లో శ్రీదేవికి డబ్బింగ్ మరో నటి రేవతి చెప్పడం ఓ విశేషం.

ఈ చిత్రానికి ఇతర డబ్బింగ్ ఆర్టిస్టులు తీసుకునే పారితోషికం కంటే మూడు రెట్లు ఎక్కువ పారితోషికం రేవతి తీసుకున్నదని మళయాళ పత్రికలు వ్రాశాయి.

— మానస



"బి సీరియస్. అదర్‌వైజ్ అయ్ హావ్ టూ రిపోర్ట్ దిస్ మాటర్ టు హయ్యర్ అఫీషియల్స్" కోపంగా అన్నాడు సర్దార్జీ.

దాంతో ఎస్సై కొద్దిగా తగ్గి "ఇంతకీ యిదేమిటో మీరు చెప్పనేలేదు?"

సర్దార్జీ డెలికసీతో "అది నాకు చాలా యిష్టమైంది. ఇక్కడే బాగా చేస్తారు. ఇంతకీ అది పచ్చి మిరపకాయ బజ్జీల పొట్లం" అన్నాడు.

ఎస్సై, కానిస్టేబుల్స్ తెల్లబోయి "ఉయ్యార్ వెరీ సారీ, సారీ ఫర్ ది ట్రబుల్ గివెన్ టూయూ" అంటూ రామారావు, జానకిలవేపు కోపంగా చూసారు. "ఇదంతా మీ వలనే జరిగింది" అన్నట్లుగా.

రామారావు జానకి సిగ్గుతో తలొంచుకున్నారు.